# కోడుమూరులో ఆర్యవైశ్యుల సంఘం నాయకులు టీజీకి ఘన స్వాగతం

**కోడుమూరు,మార్చి30, ప్రభాతవార్త :** కోడుమూరులో మాజీ రాజ్య సభ్యులు టీజీ వెంకటేష్‌కు స్థానిక ఆర్యవైశ్యుల సంఘం నాయకులు ఘనంగా స్వాగతం పలికారు. శనివారం ఎమ్మిగనూరులో జరిగిన ఆర్యవైశ్యుల ప్రతినిధుల సమావేశంకు వెళ్లి తిరిగి కర్నూలుకు వెళ్తూ కోడుమూరు ఆర్యవైశ్యుల ఆహ్వానం మేరకు టీజీ కొంత సేపు మాట మంతి చేశారు. ఈ మేరకు స్థానిక ఆర్యవైశ్యులంతా టీజీ వెంకటేష్‌కు శాలువ కప్పి పూలమాలలు వేసి ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఆర్యవైశ్యుల సంఘం ఉపాధ్యక్షులు లింగం బాలక్రిష్ణయ్య,స్థానిక ఆర్యవైశ్యుల సంఘం సభ్యులు లింగం లక్ష్మయ్యశెట్టి,అనంత రామక్రిష్ణ,పట్నం సుధాకర్,కలికె నాగరాజు,పెద్ద లక్ష్మయ్య,సురేష్,నరేంద్ర,బంకు గిడ్డయ్య,రవీంద్ర,శ్రీకాంత్,పాలకుర్తి మురళీక్రిష్ణ,కిశోర్, చిలుకూరు వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.



కర్నూలు | నంద్యాల వార్త

31 మార్చి, 2024 ఆదివారం పేజీలు 4

## ఎన్నికల నిర్వహణలో పిఓ, ఏపిఓల పాత్ర కీలకం

- ఈవిఎంల కనెక్షన్లపై అవగాహన అవసరం

- జిల్లా కలెక్టరు డా.జి.సృజన



2లో

**కర్నూలు, మార్చి 30, ప్రభాతవార్తః** రానున్న సాధారణ ఎన్నికల నిర్వహణలో పిఓ, ఏపీఓల పాత్ర కీలకమని గతంలో అనేక సార్లు ఎన్నికల విధులు నిర్వహించామని నిర్లక్ష్యధోరణిలో కాకుండా ఈవిఎం కనెక్షన్లతో పాటు కొత్తగా వచ్చిన నియమాలపై అవగాహన మరింత పెంచుకోవాలని జిల్లా కలెక్టరు డా.జి.సృజన విజ్ఞప్తి చేశారు. శనివారం స్థానిక ఎంఆర్ కన్వెన్షన్ సెంటర్‌లో సాధారణ ఎన్నికలు-2024 నిర్వహణపై మొదటి సెషన్ మంత్రాలయం, ఆలూరు, రెండవ సెషన్‌లో ఎమ్మిగనూరు, పత్తికొండ నియోజకవర్గాల పిఓలు, ఏపిఓలకు జిల్లాస్థాయి శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈసందర్భంగా కలెక్టరు మాట్లాడుతూ రానున్న సాధారణ ఎన్నికలకు మే 13న పోలింగ్ నిర్వహిస్తున్నామని సంబంధిత పోలింగ్ కార్యక్రమంలో ముఖ్యపాత్ర పోషించనున్న పిఓ, ఎపీఓలకు ఈవిఎం మెషిన్ కనెక్షన్ ఏవిధంగా ఇవ్వాలి, కొత్తగా వచ్చిన నియమాల మీద, ప్రొషిజర్ల మీద పిఓ, ఏపిఓలకు హ్యాండ్సన్ ట్రైనింగ్ ఇవ్వడం కోసమే ఈశిక్షణ కార్యక్రమం

## మంచి జరగాలంటే ...

# మీ బిడ్డకు తోడుగా ఉండండి

:- తుగ్గలి,రాతన గ్రామాల ప్రజలతో ముఖాముఖీ కార్యక్రమంలో సిఎం జగన్

మంచి జరగాలంటే మీ బిడ్డకు తోడుగా ఉండాలని రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ప్రజలను కోరారు. మేము సిద్ధం బస్సు యాత్ర శనివారం ఉదయం రాతన మీదుగా తుగ్గలికి చేరుకుంది. తుగ్గలిలో తుగ్గలి,రాతన గ్రామాల ప్రజలతో సిఎం జగన్ ముఖాముఖీ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ ముఖాముఖీ కార్యక్రమంలో ప్రజలనుద్దేశించి సిఎం జగన్ మాట్లాడారు. గతంలో జన్మభూమి కమిటీల ద్వారా లంచాల పాలన ఉండేదని పేద బడుగు,బలహీన వర్గాల ప్రజలకు పెన్షన్,మరుగుదొడ్లు,సబ్సీడీ లోన్లు ఏవి కావాలన్నా లంచాలు ఇస్తే తప్ప ప్రజలకు అందేవి కావన్నారు. జగనన్న ప్రభుత్వంలో గడిచిన 58నెలల్లో ఏ మాత్రం వివక్షత లేకుండ పాలన కొనసాగిస్తున్నామన్నారు.

**తుగ్గలి,మార్చి 30,ప్రభాతవార్త :**

2లో

తుగ్గలి,రాతన గ్రామాలలో పదివేలు జనాభా ఉన్నారు తుగ్గలి గ్రామ సచివాలయ పరిధిలో అర్హులైన లబ్దిదారులకు వివిధ సంక్షేమ పథకాల ద్వారా ప్రతి గడపకు రూ.29కోట్ల65లక్షలు నేరుగా లబ్దిదారుల ఖాతాల్లో జమ చేయడం జరిగిందన్నారు. రాతన సచివాలయం పరిధిలో కుల,మతాలకు పార్టీలకు అతీతంగా వివిధ సంక్షేమ పథకాలకు లంచాలు వివక్షత లేకుండ రూ.26కోట్ల59లక్షలు నేరుగా లబ్దిదారుల ఖాతాల్లోకి బటన్ నొక్కి జమచేయడం జరిగిందన్నారు. వైసిపి పార్టీకి ఓటు వేయని వారికి కూడా సంక్షేమ పథకాల లబ్దిని చేకూర్చడం జరిగిందన్నారు.



సచివాలయ వ్యవస్థ ద్వారా గాంధీజీ కలలుగన్న గ్రామ స్వరాజ్యాన్ని స్థాపించామన్నారు. ప్రతి గ్రామంలో సచివాలయం,రైతుభరోసా కేంద్రం,మినీ హెల్త్ సెంటర్ నిర్మాణాలను చేపట్టి సచివాలయం,వాలంటీర్ల వ్యవస్థ ద్వారా ప్రతి సంక్షేమ పథకం నేరుగా తలుపుతట్టి అందించామన్నారు. రైతుభరోసా కేంద్రం ద్వారా రైతులకు రైతుభరోసా,ఇన్సూరెన్స్,పంట ఈక్రాప్ నమోదుతో పాటు విత్తనం నుండి మొదలు పంట కొనుగోలు వరకు అండగా నిలుస్తామన్నారు. మినీ హెల్త్ సెంటర్ల ద్వారా ప్రతి గ్రామంలో 15రోజులకు ఒకసారి డాక్టర్లు వైద్య పరీక్షలు నిర్వహించి జగనన్న ఆరోగ్య సురక్ష పథకం ద్వారా ఉచితంగా మందులను పంపిణీ చేసి మెరుగైన చికిత్స నిమిత్తం కార్పొరేట్ ఆసుపత్రులకు అందించడం జరుగుతుందన్నారు. తుగ్గలిలో అమ్మఒడి పథకం ద్వారా రూ.2కోట్ల91లక్షలు,రాతనలో రూ.2కోట్ల57లక్షలు నేరుగా తల్లుల ఖాతాల్లో జమచేశామన్నారు. విద్యారంగంలో విప్లవాత్మక మార్పులు తీసుకొచ్చామని కార్పొరేట్ పాఠశాలలకు ధీటుగా ప్రభుత్వ స్కూళ్లను తీర్చిదిద్దామని ప్రభుత్వ పాఠశాలలో ఇంగ్లీష్ మీడియం తీసుకొచ్చామని నాడు-నేడు కార్యక్రమం ద్వారా ప్రతి పాఠశాలను కార్పొరేట్ పాఠశాలలకు ధీటుగా ప్రభుత్వ పాఠశాలలో రూపురేఖలు మార్చి వేశామన్నారు. విద్యార్థుల చదువు పట్ల గతంలో ఏ పాలకుడు పట్టించుకోలేదన్నారు. పేదరికం నుండి బయట పడాలంటే పిల్లల చదువులు ముఖ్యమన్నారు. వైఎస్సార్ ఆసరా పథకం ద్వారా తుగ్గలిలో రూ.2కోట్ల30లక్షలు,రాతనలో రూ.2కోట్ల19లక్షలు,వైఎస్సార్ పెన్షన్ పథకం దేశంలోనే మొదటి స్థానంలో ఆంధ్రప్రదేశ్ ఉందన్నారు. వాలంటీర్ వ్యవస్థ ద్వారా ఒకటవ తేదీన వృద్దులకు,వితంతువులకు, వికలాంగులకు నేరుగా తలుపు తట్టి సూర్యోదయం కాకముందే రూ.3వేలను పించన్లను అందించడం జరుగుతుందన్నారు. తుగ్గలిలోనే వైఎస్సార్ పించన్ రూ.7కోట్ల58లక్షలు,రాతనలో రూ.7కోట్ల4లక్షలు అందించామన్నారు. నిరుపేదలకు ఇల్లు తుగ్గలిలో 66ఇళ్లకు గాను రూ.78లక్షల68వేలు,రాతనలో 462ఇళ్లకు గాను రూ.1కోటి15లక్షలు ఖర్చు చేసి సొంతింటి కలను నెరవేర్చడం జరిగిందన్నారు. ఆరోగ్య శ్రీ పథకం పరిమితి రూ.25లక్షలకు పెంచామన్నారు.

## చావంటే లేదిక భయం..

# ప్రతి క్రైస్తవుడి నమ్మకం..

:- సమాధిపై యేసు జయం.. మరణంలపై క్రీస్తు విజయం..

:- ఓ మరణమా..నీ చిరునామా ఎక్కడా..!

:- క్రైస్తవ విశ్వాసమునకు పునాది 'పునరుత్థానము'

:- నేడు ఈస్టర్ సండే.

2లో

**కోసిగి, మార్చి 30, ప్రభాతవార్త :** "ప్రపంచ వ్యాప్తంగా క్రైస్తవులందరికి ఆదివారం పునరుత్థానం(ఈస్టర్) పండుగ... పునరుత్థానం అనగా మరణించి తిరిగి లేచుట...మానవుల పాపాల కోసం సిలువపై మరణించిన యేసుక్రీస్తు సమాధిపై జయం పొంది మరణంపై విజయం సాధించిన రోజే ఈస్టర్. అందుకే ప్రతి క్రైస్తవుడికి చావంటే భయం లేదు. క్రైస్తవుల విశ్వాసానికి పునాది ఈ పునరుత్థానము. ఇది క్రీస్తు నందు పూర్తి విశ్వాసం". ""ప్రపంచంలో మూడు రకాల సమాధులు ఉన్నాయని క్రైస్తవుల నమ్మకం. ఇందులో ఒకటి శవసమాధి, రెండు జీవసమాధి, మూడు ఖాళీసమాధి. మరణించిన వారిని పాతిపెట్టడం శవసమాధి... ప్రాణంతో సమాధిలోకి వెళ్లే వారిది జీవసమాధి...ఇక మూడవ సమాధి ప్రపంచంలో ఎక్కడ లేదు. అది కేవలం యేసుక్రీస్తుదేనని ప్రపంచ క్రైస్తవుల ప్రగాఢ నమ్మకం, విశ్వాసం కూడా.. అందుకే యేసుక్రీస్తు స్వయాన తానే ఇలా చెపుతున్నాడు.. "నేనే పునరుత్థానంను, జీవమునై ఉన్నాను, నాయందు విశ్వాసం ఉంచువారు మరెన్నటికి చనిపోరు"" అన్నది ఈ పునరుత్థానంలో ఉన్న సూక్ష్మ సందేశం""..



దీనిని ఓ సారి బైబిల్ పరంగా పరిశీలిస్తే..గుడ్‌ఫ్రైడే రోజు అనగా శుక్రవారం నాడు సిలువపై మరణించిన యేసు దేహాన్ని తనకు ఇమ్మని అరిమతయి యేసేపు అనే వ్యక్తి ఆ దేశపు న్యాయమూర్తి అయినటువంటి పిలాతును అడుగుతాడు. ఆయన అనుమతితో యేసు దేహాన్ని సిలువనుండి క్రిందికి దించి సన్నపు నారాబట్టతో చుట్టి కొత్తగా చేసిన రాతి సమాధిలో ఉంచుతారు. ఇది గమనించిన రోమా సామ్రాజ్యపు అధికారులు రాతి సమాధికి అడ్డంగా ఒక పెద్ద బండరాయి ఉంచి దానికి బలమైన గొలుసులతో బంది చేసి దానిని సీజ్ చేసి సీల్ వేస్తారు. అయితే మూడవ రోజు ఆదివారం తెల్లవారుతుండగా మగ్దలేనే మరియ, యోహన్న, యాకోబు తల్లి మరియమ్మలతో పాటు మరి కొంత మంది స్త్రీలు తమ వెంట తెచ్చుకున్న సుగంధ ద్రవ్యములను తీసుకొని యేసు దేహం ఉంచుబడిన సమాధి వద్దకు వెళ్లారు. అయితే అక్కడ సమాధి ముందర రాయి దొర్లింపబడి(పక్కకుతొలగించబడి) ఉండుట చూసి లోపలికి వెళ్లి చూడగా అక్కడ యేసుక్రీస్తు దేహం వారికి కనిపించలేదు. దీంతో వారు ఆందోళన చెందుతూ అక్కడే నిలిచి ఉన్న సమయంలో ప్రకాశవంతమైన వస్త్రములు ధరించిన ఇద్దరు మనుషులు వారి వద్దకు రావడంతో ఆ స్త్రీలు భయపడి తమ ముఖాలను నేల మోపారు. "సజీవుడైన వానిని మీరెందుకు మృతులలో వెదుకుచున్నారు. ఆయన ఇక్కడ లేదు సమాధి నుండి లేచి ఉన్నాడు. మరణంపై విజయం సాధించాడు""" అని చెప్పారు. అంతేకాక ఆయన బ్రతికున్న సమయంలో "పాపిష్టులైన మనషుల చేతికి దేవుని కుమారుడు అప్పగింపబడి, సిలువ వేయబడి, మూడవ దినమున లేవవలసి"ఉన్నదని మీతో చెప్పిన మాట జ్ఞాపకం చేసుకోమని ప్రకాశమైన ఆ ఇద్దరు వ్యక్తులు పలికారు. దీంతో ఆ స్త్రీలు అత్యానంద భరితులై తిరిగి వెళ్లి జరిగిన సంఘటనను యేసుక్రీస్తు శిష్యులైన 11మందికి చెప్పారు. అయితే ఆ స్త్రీల మాటలు వారికి వెర్రితనంగా కనిపించాయి.

## సోషల్‌మీడియా ట్రోలింగ్‌లను

# తీవ్రంగా పరిగణిస్తాం

-సోషల్‌మీడియా ప్లాట్‌ఫాంపై ప్రత్యేక నిఘా



2లో

**నంద్యాల క్రైం, మార్చి 30, ప్రభాతవార్తః** రానున్న సార్వత్రిక ఎన్నికల నేపధ్యంలో ఎన్నికల కోడ్ అమలులో ఉన్నందున అన లైన్ వేధింపులు, సోషల్ మీడి యా ట్రోలింగ్, తప్పుడు వార్తల ప్రచారాలకు పాల ్పడేవా రిపై ప్రతే ్యక నిఘా ఉంచామని అట్టివారిపై చట్టపరంగా కఠిన చర్యలు తీసుకుం టామని జిల్లా ఎస్పీ రఘువీర్‌రెడ్డి హెచ్చరించారు. వాట్సాప్, ఫేస్‌బుక్, ఇన్‌స్ట్రాగ్రామ్, ట్విట్టర్ గ్రూప్‌ల్లో అడ్మిన్‌యొక్క బాధ్యతలుంటాయన్నారు. శనివారం జిల్లా ఎస్పీ కార్యాలయంలో వివరాలు వెల్లడించారు. వాట్సాప్, ఫేస్‌బుక్ వంటి గ్రూప్‌లో ప్రతిపోస్టుకు బాధ్యతగా వ్యవహారించాలని సూచించారు. గ్రూప్‌ల్లో యాడ్‌చేసే ప్రతిసభ్యుడు తప ్పకుండా అడ్మిన్‌కు తెలిసి వుండాలి. అభ్యంతరకరమైన తప్పుడు వార్త వదంతుపై స్థానికపోలీసులకు సమాచారం ఇవ్వాలని తెలిపారు. ఏవరైనా సభ్యులు అభ్యంతరకరంగా ప్రవర్తిస్తే గ్రూప్ నుండి తొలగించాలి. వివాదాస్పద పోస్టింగ్‌కు సంబంధించి అడ్మిన్ ఏ చర్యలు తీసుకోకుండా అతనిపై పోలీసులు చర్యలు తీసుకుంటారన్నారు. అడ్మిన్ వివాదాస్పందంగా పోస్టుచేస్తే ఐటిసి సెక్షన్ 153ఎ కింద 3 నుండి 5 సంవత ్సరాల వరకు జైలుశిక్ష పడే అవకాశం ఉందన్నారు.

## నీటికుంటలో పడి పాదయాత్ర భక్తుడు మృతి



**చిలకలడోణ(మంత్రాలయం), మార్చి 30,ప్రభాతవార్త:** నియోజకవర్గకేంద్రమైన మంత్రాలయం పోలిస్ స్టేషన్ పరిధిలోని చిలకలడోణ గ్రామంలో నీటికుంటలో పడి ఓ పాదయాత్ర భక్తుడు మృతి చెందాడు.మంత్రాలయం ఎస్ఐ గోపినాథ్ తెలిపిన వివరాల మేరకు కర్ణాటక రాష్ట్రం,బెళగాం పట్టణానికి చెందిన హనుమంతు బసప్ప బిల్లు(23) అనే యువకుడు ఉగాది పర్వదినం సందర్భంగా శ్రీశైలంకు పాదయాత్రగా బయలుదేరారు.అయితే చిలకలడోణ గ్రామంలోపాదయాత్రగా వెళుతున్న సమయంలో కొందమందితో కలిసి నీటికుంటలో స్నానం చేయడానికి కుంటలోకి వెళ్ళారు.అయితే ప్రమాదవశాత్తు యువకుడు కాలుజారి నీటిలో పడిపోయాడు.యువకుడికి ఈత రాకపోవడంతో నీటిలో కూరుకుపోయి మృతి చెందాడు.సమాచారం తెలుసుకున్న మంత్రాలయం ఎస్ఐ గోపినాథ్ సంఘటనా స్థలానికి చేరుకొని ప్రమాదం జరిగిన తీరును పరిశీలించారు. యువకుడి తల్లిదండ్రులకు సమాచారం అందించారు.మృతి చెందిన భక్తుడి మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ఎమ్మిగనూరు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తెలియజేశారు.

# 'కెయి' వర్గీయులపై 'బిసి ఫైర్'

: బిసి పేల్చిన మాటల తూటాలతో 'డోన్ టిడిపిలో ప్రకంపనలు'

: 'కోట్ల-కెయి'లు డోన్ వద్దన్న తర్వాతనే సుబ్బారెడ్డికి చంద్రబాబు పగ్గాలిచ్చారు...

: నిర్జీవమైన పార్టీని ఇటుక..ఇటుక... పేరుస్తూ బలోపేతం చేసాడంటూ కితాబు

: గౌతంరెడ్డికి రాజకీయంగా 'మంచి భవిష్యత్' కన్పిస్తోందంటూ ప్రశంసలు

: సమీకరణలు మారాయంటూ కోట్ల సూర్యను గెలిపించాలని చివరిగా విజ్ఞప్తి

: సుబ్బారెడ్డికి...ఎంఎల్ఏతో సమానమైన ప్రోటోకాల్ పదవి...బాబుమాటగా బిసి హామీ

2లో



**డోన్, మార్చి 30, ప్రభాతవార్త :** ఆత్మీయ కలయిక సమావేశం ఆద్యంతం ఆవేశాల ప్రసంగంతో నిండిపోయింది. కోట్ల-దర్మారంలమద్య సయోద్యను చేయాల్సిన సందానకర్తయే మరో వర్గమైన కెయి వర్గీయులను టార్గెట్‌చేస్తూ మాటల తూటాలను సందించడం డోన్ తెలుగుదేశంపార్టీలో ప్రకంపనలు సృష్టిస్తోంది. సయోద్యను కుదిర్చి కోట్ల-కెయి-దర్మారం వర్గీయులమద్య సందిని చేసి టిడిపి జెండాను ఎగురవేసేందుకు సంకల్పం చేయాల్సిన పార్టీ పంపిన ధూతఅయిన నేతయే వైరివర్గాలమద్య అగ్గిని రాజేసేలా తూటాల్లాంటి మాటలు పేల్చడంతో ఒక వర్గం ముక్కున వేలేసుకుంది. పరుషమైన పదజాలాన్ని ప్రయోగిస్తూ చిల్లరనాయళ్లు, బ్రోకర్లు, కోవర్టులు అంటూ పేర్లను ప్రస్తావించకుండా ఒక వర్గంపై విరుచుకుపడ్డారు. పార్టీ ఆఫీస్‌కు తాళాలు వేసి ఊర్లొదిలిపోయి పార్టీని నిర్జీవం చేసి మంత్రికి కోవర్టులుగా మారిపోయిన మీరా నా క్యారెక్టర్‌ను తప్పుపట్టేది అంటూ మాజీ ఎంఎల్ఏ బనగానపల్లి బిసి జనార్ధన్‌రెడ్డి విమర్శలను సందించారు. డోన్ అసెంబ్లీ టిడిపి టిక్కెట్‌ను ఆశించి భంగపడ్డ దర్మారం సుబ్బారెడ్డిని పార్టీ అధినేత చంద్రబాబు చేసిన బుజ్జగింపుల పర్వం అనంతరం క్రిందిస్థాయిలోని దర్మారం వర్గీయులు, టిడిపి వర్గీయులతో కలిసేందుకు శనివారం ఆత్మీయకలయిక సమావేశాన్ని ఏర్పాటుచేసారు. మాజీ కేంద్రమంత్రి కోట్ల సూర్యతో కలసి పనిచేసేందుకు ఏర్పాటుచేసిన ఈ సమావేశానికి వైరివర్గాల సందానకర్తగా, ముఖ్యఅతిథిగా పార్టీ అధిష్టానం ధూతగా బనగానపల్లి ఇన్‌చార్జి బిసి హాజరయ్యారు. తన ప్రసంగం మొదటినుంచి చివరిదాకా కూడా కెయి వర్గీయులనే టార్గెట్‌గా చేస్తూ మాటల తూటాలను పేల్చారు.

**టిక్కెట్‌వచ్చాక కూడా కోవర్టు అంటారా...**

**తేలుద్దామా ఎవరు కోవర్టులో....**

కోట్ల సూర్యకు టిక్కెట్‌వచ్చాక కూడా 30రోజుల్లో తనను మంత్రికి కోవర్టు అంటూ మాట్లాడతారా అంటూ బిసి ఆవేశం వెల్లగక్కారు. ఎవరెవరు ముడుపులు తీసుకుని మంత్రికి కోవర్టులుగా మారారో అందరి పేర్ల జాబితా నావద్దవుంది, బయటపెట్టమంటారా అంటూ ప్రశ్నించారు. పార్టీకోసం పార్టీ జెండాను డోన్‌లో ఎగురవేసి కోట్ల సూర్యను గెలిపించే ఉద్దేశ్యంతోనే సుబ్బారెడ్డి కుటుంబానికి నచ్చజెప్పి చంద్రబాబువద్ద మాటతీసుకుని ఈరోజు సగర్వంగా కలసి పనిచేస్తాడని కోట్ల సూర్యముందు సుబ్బారెడ్డిని నిలిపిన నేనా కోవర్టును, డబ్బులు తీసుకుని ఓటమికోసం పనిచేసే మీరా కోవర్టులు అంటూ దుయ్యబట్టారు. డబుల్‌గేంలు ఆడుతూ చిల్లరపనులు చేస్తున్నవారికి చిల్లరబుద్దులుకాక గొప్పబుద్దులు ఎక్కడ వస్తాయన్నారు.

పార్టీ ఆఫీస్‌కు తాళాలువేసి ఊర్లొదినవాళ్లు కూడా మాట్లాడతారా....

డోన్ నియోజకవర్గంలో కోట్ల-కెయిలు ఇరువురు వద్దన్నతర్వాతనే పార్టీ నిర్జీవమైన పరిస్థితుల్లో చంద్రబాబు దర్మారంకు పార్టీ పగ్గాలను అప్పగించారని బిసి అన్నారు.




# సి.ఐ.ఏ.చట్టంపై వైసిపి చేస్తున్న దుష్ప్రచారాన్ని నమ్మవద్దు

**- సిఐఏకు రాజ్యసభలో జగన్‌మోహన్‌రెడ్డి మద్దతు ఇచ్చాడు - బైరెడ్డి రాజశేఖర్‌రెడ్డి**



**నందికొట్కూరు,మార్చి 30,ప్రభాతవార్త:** ఓట్ల కోసం వైసిపి సి.ఐ.ఏ.చట్టంపై చేస్తున్న దుష్ప్రచారాన్ని ముస్లీంలు నమ్మవద్దని రాజ్యసభలో సి.ఐ.ఏ.చట్టానికి వై.యస్.జగన్‌మోహన్‌రెడ్డి విప్ జారీ చేసి మద్దతు ఇచ్చాడని మాజీ ఎమ్మెల్యే టిడిపి సీనియర్ నాయకులు బైరెడ్డి రాజశేఖర్‌రెడ్డి అన్నారు. శనివారం పట్టణంలోని తన స్వగృహంలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడుతు సి.ఐ.ఏ.చట్టం వలన ముస్లీంలను దేశం నుండి వెళ్ళగొడతారని కొంత మంది ధుర్మార్గులు ఓట్ల కోసం మసీదులలో ప్రచారం చేస్తున్నారని ఇలాంటి అసత్యపు ప్రచారాలను నమ్మవద్దని, భారతదేశంలో ముస్లీంలకు ఉన్న స్వేచ్ఛ ఎక్కడ లేదని ముస్లీంలు దేశంలో వ్యాపారపరంగా, విద్యా, వ్యవసాయ, పారిశ్రామిక రంగాలలో రాణిస్తూ అందరితో సోదరభావంతో మెలుగుతున్నారని కొంత మంది స్వార్థపరులు చిచ్చుపెట్టేందుకు చేస్తున్న తప్పుడు ప్రచారాలను తిప్పికొట్టాలని, రాష్ట్రంలో ముస్లీంలకు నారా చంద్రబాబునాయుడు అండగా ఉంటాడని ఆయన తెలిపారు. దేశంలో 30 కోట్లకు పైగా ఉన్న ముస్లీంలలో జగన్‌మోహన్‌రెడ్డి లాంటి వ్యక్తులు ఓట్ల కోసం మసీదులలో సిఐఏ చట్టంపై చేస్తున్న తప్పుడు ప్రచారాన్ని ఆపాలని ఆయన తెలిపారు. దేశంలో ఎంతో మంది ముస్లీం మేధావులు ఉన్నారని, అబ్దుల్ కలాం అత్యున్నత పదవిలో కొనసాగారని, ఆయనను ప్రతి భారతీయుడు ఆదర్శంగా తీసుకున్నారని, క్రికెట్, సినీరంగంలో,టెక్నాలజీ రంగంలో ముస్లీంలు తమ ప్రతిభను చాటారని, పాకిస్తాన్, బాంగ్లాదేశ్, ఆఫ్ఘనిస్తాన్ దేశాలలో కంటే ఇక్కడ స్వేచ్ఛగా జీవిస్తూన్నారని ఓట్ల కోసం ఇలా చేస్తున్న ధుర్మార్గులను నియంత్రించాలని ఆయన తెలిపారు. రాష్ట్రంలో జగన్‌మోహన్‌రెడ్డి తనకు ఓటమి తప్పదని ఇలాంటి దుష్ప్రచారాలను ప్రోత్సాహిస్తున్నాడని, వైసిపి నాయకులు ముస్లీంల ఆస్తులను ఆక్రమిస్తున్నారని, అలాగే వక్‌బోర్డు భూములను ఇష్టారాజ్యంగా అక్రమించారన్నారు.ఇసుక దందా, మద్యం ద్వారా లక్షల కోట్లు దోచేస్తున్నాడని ఎన్నికలలో తగిన బుద్ది చెప్పేందుకు ప్రజలు సిద్దమయ్యారని, మైనార్టీలకు తెలుగుదేశం పార్టీ ఎప్పుడు అండగా ఉంటుందని ఆయన తెలిపారు.

## త్రాగు నీటి సమస్యల పరిస్కారమునకు తగు చర్యలు చేపట్టండి - కలెక్టరు



**నంద్యాల, మార్చి 30,ప్రభాతవార్తప్రతి నిధి :** వేసవికాలంలో తాగు నీటికి ఎలా ంటి ఇబ్బందులు తల్తెకుండా ముందు జాగ్రత్త చర్యలు తీసుకోవాలని అర్‌డబ్యుస్ యస్‌ఈ మనోహర్ కు జిల్లా కలెక్టరు డాక్టరు కె.శ్రీనివాసులు అదేశించారు.శని వారము అర్‌డబ్యుయస్ యస్‌ఈ మనో హర్‌తో కలెక్టరు ప్రత్యేకంగా మాట్లాడారు. ఈసందర్భముగా అయన మాట్లాడుతూ జిల్లాలో ఎక్కడ తాగు నీటి సమస్యల ఏర్పడినా 08514244424కు కాల్ చేసిన వెంటనే సంబ ందిత అదికారులతో తనికీలు చేయించి తాగు నీటి సరఫరాకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా చర్యలు తీసుకుంటామని కలెక్టరు చెప్పారు. గ్రామీణ నీటి సరఫరా విబాగపు అదికారులు త్రాగు నీటి ఇబ్బందులు ఎదుర్కొ ంటున్న గ్రామాల్లో విస్తృతంగా పర్యటించి ఎక్కడైనా మరమ్మత్తులు వుంటే వెంటనే పూర్తి చేయాలన్నారు.పైపులైను లీకేజీలు బోర్ల మరమ్మత్తులు వుంటే వెంటనేపూర్తి చేయాలన్నారు. ఏప్రిల్,మే, జూన్ నెలల్లో ఇబ్బందులు ఎదురు కాకుండా తాగు నీటిని ప్రజల్కుఉ సరఫరా చేసేలా అదికారులు ప్రత్యేక దృష్టి సారించాలిని అదేశించారు. సిపిడబ్యాయస్ స్కీంలన్నీ సక్రమంగా పని చేసేలా చర్యలు తీసుకోవాలని కలెక్టరు అదేశించారు.

## అక్షరాలతో లక్షల వ్యాపారమా..




**ఆదోని రూరల్, మార్చి 30,ప్రభాతవార్త :** అక్షరాలతో లక్షల వ్యాపారమా అని పిడిఎస్ యు జిల్లా అధ్యక్షుడు అఖండ మండిపడారు. శనివారం పి డి ఎస్ యు విద్యార్థి సం ఘం నాయకులతో పాఠశాల నందు ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా అఖండ మాట్లాడుతూ 2023-24 అకాడమిక్ ఇయర్ పూర్తికాకముందే వచ్చే ఏడాదికి పుస్తకా లు మరియు ముందస్తు అడ్మిషన్లు చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. విద్యాధి కారులకు ఎన్నిసార్లు తెలిపినా ప్రయోజనం లేదన్నారు. కావున పాఠశాల ముందు పుస్తకాలతో ధర్నా చేపట్టామన్నారు. నారాయణ పాఠశాలపై వెంటనే చర్యలు తీసు కుని పాఠశాలను సీజ్ చేయాలని లేనిపక్షంలో పెద్దఎత్తున ఉద్యమాలు చేస్తామని హెచ్చరించారు. జిల్లా సహాయ కార్యదర్శి మల్లికార్జున,జిల్లా నాయకులు నరేష్, డివిజన్ నాయకులు రసూల్,నాగేష్,నరసింహులు,ఉరుకుంద పాల్గొన్నారు.

## యోగా శిక్షణకు దరఖాస్తుల ఆహ్వానం

**పత్తికొండ,మార్చి 30,ప్రభాతవార్త :** యోగా శిక్షణకు దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు హోమియోపతి డాక్టర్ గౌసియా భాను శనివారం ఓ ప్రకటనలో తెలిపారు. శనివారం ఆమె మాట్లాడుతూ పట్టణంలోని ప్రభుత్వ హోమియోపతి ఆసుపత్రిలో యోగా శిక్షణ ఇచ్చేందుకు ఆసక్తి కలిగిన స్త్రీ/పురుషులు దరఖాస్తు చేసుకోవచ్చున్నారు. యోగా శిక్షణకు దరఖాస్తు చేసుకునే వారి విద్యాఅర్హత డిప్లమా లేదా పిజి, యోగా సర్టిఫికేట్లు ఉన్నవారు,అనుభవం ఉన్నవారు దరఖాస్తు చేసుకోవాలన్నారు. ఏప్రిల్ 3వ తేదీ సాయంత్రం 4గంటలలోపు దరఖాస్తు చెల్లించాలన్నారు. ఆసక్తి గల మరిన్ని వివరాలకై హోమియోపతి డాక్టర్‌ను సంప్రదించాలన్నారు.

## శ్రీఆంజనేయస్వామి ఆభరణాల బహుకరణ



**నందికొట్కూరు,మార్చి 30,ప్రభాతవార్త:** పట్టణంలోని కోట శ్రీఆంజనేయస్వామికి హైదరాబాదు వాసులు తమ తల్లిదండ్రులైన చుండీ ఆదిమూర్తి, మాణిక్యమ్మ జ్ఞాపకార్థం రూ.లక్ష విలువ చేసే వెండి ఆభరణాలు అందజేశారు. శనివారం ఆలయ ధర్మకర్త జి.లక్ష్మిరెడ్డి, కమిటీ సభ్యురాలు నాగమణి సమక్షంలో ఆలయ అర్చకులు రంగయ్యస్వామికి అందజేశారు.

## జగన్ సభకు వెళ్లిన పందికోన వాలంటీర్లు

**పత్తికొండ,మార్చి 30,ప్రభాతవార్త :** మేము సిద్ధం కార్యక్రమంలో భాగంగా జిల్లాలో ఎమ్మిగనూరులో జరిగిన బహిరంగ సభకు పందికోన వాలంటీర్లు వెళ్లడం జరిగింది. దీంతో పందికోన గ్రామ సర్పంచ్ చెన్నమనాయుడు,టిడిపి నాయకుడు సుధాకర్,వెంకటప్ప నాయుడులు శనివారం ఆర్డీఓ కార్యాలయ అడ్మినిస్ట్రేషన్ అధికారి నాగభూషణంకు ఫోటో ప్రూలతో వినతిపత్రం అందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎన్నికల కమీషన్ అధికారులు వాలంటరీలు రాజకీయ నాయకుల బహిరంగ సభలకు హాజరు కాకూడదని ఆదేశాలు జారీ చేయడం జరిగిందని అయితే పందికోన వాలంటీర్లు ఎమ్మెల్యే శ్రీదేవమ్మతో కలిసి సిఎం జగన్ సభకు హాజరు కావడం జరిగిందన్నారు. కావున సిఎం సభకు హాజరైన వాలంటీర్లపై ఎన్నికల అధికారులు తగిన చర్యలు తీసుకోవాలని వారు కోరారు.

## రెండు కుటుంబాలే రాజ్యమేలుతున్నాయి..!



**మద్దికెర,మార్చి 30,ప్రభాతవార్త :** రానున్న సార్వత్రిక ఎన్నికల్లో మన ఓటు అమ్ముకోకుండ బలిజలంతా ఒకేతాటిపై ఉండాలని తెలగబలిజ కాపు జేఏసి దక్షిణ భారతదేశ కన్వీనర్ దాసరి రాము అన్నారు. శనివారం గ్రామంలోని కాపు బలిజ,రాయలసీమ కన్వీనర్ వైపి వీరన్న,స్వగృహంలో విలేకర్లతో మాట్లాడుతూ రాష్ట్రంలో 300కులాలు ఉన్నాయని అయితే రెండు కులాలే రాజ్యమేలుతున్నాయన్నారు. మంచి సుపరిపాలన అందాలంటే ప్రజలు ఆలోచించి ఓటు వేయాలని బలిజ కాపులు కూడా బిసి,మైనార్టీ వర్గాలు కలుపుకుని పోవాలని కోరారు. భవిష్యత్తు తరాలకి బాట వెయ్యాలంటే అందరు ఒకేతాటిపై ఉండాలన్నారు.

## ఆలయ భూముల వేలంపాటను సద్వినియోగం



**చేసుకోండికొత్తపల్లి,మార్చి30,ప్రభాతవార్త :** మండల కేంద్రం కొత్తపల్లి గ్రామంలో శ్రీ తాండవ మల్లేశ్వరస్వామి,శ్రీ ఆంజనేయస్వామి ఆలయానికి చెందిన భూముల బహిరంగ వేలం పాటను సద్వినియోగం చెసుకోవాలని ఈఓ కార్తిక్ శనివారం తెలిపారు.ఈ ఆలయ భూములను ఏప్రిల్ 1వ తేది సోమవారం బహిరంగవేలం వేయనున్నట్లు తెలిపారు.ఈ రెండు ఆలయాలు శ్రీ తాండవ మల్లేశ్వరస్వామి,శ్రీ ఆంజనేయస్వామి చెందిన 58 ఎకరాల భూమిని కౌలుకోసం దేవదాయ శాఖ,గ్రామ పెద్దల సమక్షంలో ఈ వేలంపాట వేయనున్నట్లు వెల్లడించారు.ఈ వేలం పాటలో పాల్గొనదలచినవారు ముందుగా 2000 డిపాజిట్ చెల్లించవలసినదిగా తెలిపారు.ప్రజలు ఈ వేలంపాటను సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

## వడదెబ్బకు గురి కాకుండా అప్రమత్తంగా ఉండండి



**నంద్యాల, మార్చి 30,ప్రభాతవార్తప్రతినిధి :** వేసవి ఉష్ణోగ్రత్తలు తీవ్ర స్థాయిలో పెరుగుతున్న కారణంగా వడదెబ్బకు గురి కాకుండా ప్రజలు అప్రమత్తంగా ఉండాలని జిల్లా కలెక్టరు డాక్టరు కెజశ్రీనివాసులు చెప్పారు. ఎండ తీవ్రత వడగాల్పులకు గురికాకుండా సరైన జాగ్రత్తలు తీసుకోవాలిన కలెక్టరు కోరారు వైసివి ఉష్ణోగ్రత్తలపై ఎప్పటికప్పునడు సమాచారము తెలుసుకుంటూ జాగ్రత్తలు పాటించాలన్నారు. అత్యవసర సమాయాల్లో తప్ప బయటికి వెళ్లకూడదన్నారు. ఒక వేల బయటకు వెళ్లవలసి వస్తే నెత్తికి టోపి, లేద ఖరుమాలు కట్టుకుని తెలుపు కాటన్ వస్త్రాలు ధరించాలన్నారు.దాహ్ వేయక పోయిన తరచుగా నీటిని లేదా మజ్జిగను సేవించాలన్నారు. వడదెబ్బకు గురైన వారు సాదారనన స్థితికి రానిచో దగ్గరలో ఉన్న ప్రాదమిక అరోగ్య కేంద్రానికి తరలించి వసరమైన చిక్సిత చేయించాలన్నారు. తీత్రమైన ఎండలో బయటకు వచ్చునప్పుడు తల తిరుగుట వాంతులు ఇతర అనారోగ్య సమస్యలు ఏర్పడితే వెంటనే దగ్గరలో ఉన్న వైద్యడిని సంప్రదించాలన్నారు. చల్లదనము కోసం ఇంటి పైకప్పులపై వైట్ పెయింట్ కూల్ రూఫ్ టెక్నాలజీ ద్వారా ఇంటి వాతావరణన్ని చల్లంగా ఉ ంచుకోవాలన్నారు.

## కేంద్రియ విద్యాలయాల్లో అడ్మిషన్ కోసం నోటిఫికేషన్ విడుదల

**నంద్యాల విద్య, మార్చి 30, ప్రభాతవార్తః** కేంద్రప్రభుత్వం అధ్వర్యంలో నిర్వహించే కేంద్రియ విద్యాలయాల్లో నిర్వహించే అడ్మిషన్ల కోసం ధరఖాస్తులు తీసుకోవాలని అధికారులు ఉత్తర్వులు జారీచేశారు. 1వ తరగతి నుంచి ఇంటర్మీడియట్ వరకు ధరఖాస్తు చేసుకోవచ్చు. 1వ తరతగి రిజిస్ట్రేషన్‌కు ఏప్రిల్ 1 నుండి 19వ తేది వరకు 2వ తరగతి నుంచి 10వ తరగతి వరకు ఏప్రిల్ 1 నుంచి ఏప్రిల్ 12వ తేది వరకు అన్‌లైన్‌లో రిజి స్ట్రేషన్ చేసుకోవాలని సూచించారు. రిజిస్ట్రేషన్ అయిన అనంతరం ఎంపికైన విద్యార్థుల మొదటి జాబితా ఏప్రిల్ 20న, రెండవ జాబితా ఏప్రిల్ 28న, మూడవ జాబితా మే 4న విడుదల చేస్తారని ఆ ఉత్తర్వుల్లో పేర్కొన్నారు. వివరాల కోసం స్థానిక కేంద్రియ విద్యాలయ ప్రిన్సిపాల్స్‌ను సంప్రదించాలని సూచించారు. ఏదైనా అవసరమైతే హెల్ప్‌లైన్ నం.ఫ్లస్ 91-11-26858570ను సంప్రదించవచ్చని పేర్కొన్నారు. ఈఅవకాశాన్ని తల్లిదండ్రులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.

## ఫరూక్‌కు మద్దతు ప్రకటించిన ఎమ్మార్పీఎస్



**నంద్యాల టెక్కె, 30 మార్చి, ప్రభాతవార్త:** ఎమ్మార్పీఎస్ అధ్యక్షులు మందకృష్ణ మాదిగ పిలుపు మేరకు నంద్యాలలో తెలుగుదేశం పార్టీ అభ్యర్థి ఎన్ఎండీ.ఫరూక్‌కు సంపూర్ణ మద్దతు ఇస్తున్నట్లు ఎమ్మార్పీఎస్ నాయకులు ప్రకటించారు. శనివారం తెదేపా కార్యాలయంలో ఎన్ఎండీ.ఫరూక్‌ను కలిసి సంపూర్ణ మద్దతు ప్రకటిస్తున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మార్పీఎస్ నాయకులు మాట్లాడుతూ ఎస్సీ వర్గీకరణకు వైసీపీ ప్రభుత్వం ఎలాంటి ప్రకటన చేయలేదని, అలాగే 30దళిత పథకాలను రద్దు చేసిన జగన్మోహన్‌రెడ్డి ప్రభుత్వానికి వ్యతిరేకంగా పనిచేస్తామని తెలిపారు. ఎస్సీ వర్గీకరణకు ప్రధాని మోదీ హామీ ఇచ్చారని ఆకూటమిలో భాగమైన తెలుగుదేశం, జనసేన, బీజేపీ పార్టీల గెలుపుకు సహకరిస్తామని అందులో భాగంగానే ఫరూక్ గెలుపుకు సంపూర్ణ మద్దతు తెలుపుతున్నట్లు వారు తెలిపారు. ఈకార్యక్రమంలో కౌన్సిలరు నాగార్జున, టీడీపీ ఎస్సీ సెల్ నాయకులు వంకిరి రామచంద్రుడుతో పాటు బాయకాటి బెనర్జీ మాదిగ, శివనారాయణ మాదిగ, గంగాధర్ శెట్టి తదితరులు పాల్గొన్నారు.

## ఏప్రిల్ 1 నుంచి పదవతరగతి జబివాలు పత్రాలు దిద్దే కార్యక్రమం



**నంద్యాల విద్య, మార్చి 30, ప్రభాతవార్తః** రాష్ట్రంలో జిల్లాలో పదవతరగతి పబ్లిక్ పరీక్షలు శనివారంతో పూర్తి అయ్యాయి. ఇందుకు సంబంధించిన పేపర్లు దిద్దే కార్యక్రమం ఏప్రిల్ 1 నుంచి పాణ్యం ఆర్జీఎం ఇంజనీరింగ్ కళాశాలలో నిర్వహిస్తున్నట్లు అందుకు అన్ని ఏర్పాట్లు జిల్లావిద్యాశాఖ పూర్తిచేసినట్లు జిల్లా కలెక్టరు డా.కే శ్రీనివాసులు శనివారం తెలిపారు. పేపర్లు దిద్దే కార్యక్రమం ఏసి గదులతో పాటు నీటి సదుపాయం, వైద్య సదుపాయం, పోలీస్‌బందోబస్తు మధ్య ఏర్పాటు చేశామని జిల్లా విద్యాశాఖాధికారి కె సుధాకర్‌రెడ్డి తెలిపారు. జిల్లాకు దాదాపుగా 2 లక్షల జవాబు పత్రాలు వచ్చాయి. వీటిని మూల్యాంకనం చేయడానికి సబ్జెక్టుల వారిగా అన్ని సబ్జెక్టులను కలిపి 1000 మంది ఉపాధ్యాయులను నియమించడం జరిగిందన్నారు. మూల్యంకన విధులకు కేటాయించిన ఉపాధ్యాయులందరు తప్పనిసరిగా పేపర్లు దిద్దే కార్యక్రమానికి హాజరు కావాలని ఆయన పేర్కొన్నారు. ఏప్రిల్ 8 వరకు పేపర్లు దిద్దే కార్యక్రమం కొనసాగుతుందని తెలిపారు. ఏకపక్షంగా వ్యవహారిస్తున్న డిఈఓ ఫ్యాప్టో సంఘాల ఆరోపణః నంద్యాల జిల్లాలో విద్యాశాఖాధికారి ఏకపక్షంగా వ్యవహారిస్తున్నారని ఫ్యాప్టో సంఘాల నాయకులు ఆరోపిస్తున్నారు. ఏదైనా ఒక ప్రక్రియను చేపడితే ఫ్యాప్టో ఉపాధ్యాయ సంఘాలతో సమావేశం ఏర్పాటు చేయడం లేదని వారు ఆరోపిస్తున్నారు. శుక్రవారం ఫ్యాప్టో సంఘాలు జిల్లా విద్యాశాఖాధికారి మధ్య జరిగిన సమావేశంలో వాదోపవాదాలు చోటుచేసుకున్నట్లు, డిఈఓను ప్రశ్నించినట్లు సంఘాలు పేర్కొంటున్నాయి. ఉపాధ్యాయుల తరుపున యూనియన్ నాయకులు ప్రశ్నిస్తే వారికి షోకాజ నోటీసులు ఇవ్వడం, ఎందుకు ఇచ్చారు అని ప్రశ్నిస్తే మరోకరిపై నెపం వేయడం జరుగుతుందని సంఘాల నాయకులు పేర్కొంటున్నారు. డిఈఓపై కూడ పలు సంఘాల నాయకులు ఆర్జేడికి ఫిర్యాదు చేయనున్నట్లు తెలుసో్తంది.

## ఈవీఎంల స్ట్రాంగ్‌రూమ్‌లను తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్



**నంద్యాల, 30 మార్చి, ప్రభాతవార్త:** నంద్యాలలో ఈవీఎంలను భద్రపరిచిన స్ట్రాంగ్‌రూమ్‌లను జిల్లా కలెక్టర్ డా.కె.శ్రీనివాసులు రాజకీయ పార్టీల ప్రతినిధులతో కలిసి తనిఖీ చేశారు. శనివారం టెక్కె మార్కెట్ యార్డులో భద్రపర్చిన ఈవీఎంలను రాజకీయ పార్టీల ప్రతినిధుల సమక్షంలో పరిశీలించారు. ఆరు నియోజకవర్గాలకు చెందిన పార్లమెంటు, అసెంబ్లీ నియోజకవర్గాల వారీగా ఈవీఎంల అనుబంధ యూనిట్ల విషయంలో తీసుకున్న భద్రతా పరమైన అంశాలను కలెక్టర అడిగి తెలుసుకున్నారు. ఈవీఎం గోడౌన్ సందర్శన రిజిస్టర్‌లో కలెక్టర సంతకం చేస్తూ నిఘా నిరంతరాయంగా ఉండాలని పోలీసు అధికారులను ఆదేశించారు. ఈసందర్భంగా కలెక్టర్ శ్రీనివాసులు మాట్లాడుతూ ఈవీఎంలు భద్రపర్చిన గోడౌన్ వద్ద 24గంటలు పటిష్ఠ నిఘా ఏర్పాటు చేశామని తెలిపారు. కాంగ్రెస్ పార్టీ తరుపున షేక్ రియాజ్ బాషా, వైసీపీ తరుపున అనిల్ అమృత్‌రాజు, సీపీఐ తరుపున రంగనాయుడు, తెదేపా తరుపున శివరామిరెడ్డి తదితరులు కలెక్టర్ ఉన్నారు.

## ఎమ్మెల్యే దత్తత గ్రామం జొన్నగిరిలో సిఎం జగన్‌కు నిరసన సెగ..



**తుగ్గలి,మార్చి 30,ప్రభాతవార్త :**పత్తికొండ ఎమ్మెల్యే శ్రీదేవమ్మకు దత్తత గ్రామమైన జొన్నగిరిలో రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డికి ఆ గ్రామ స్థానిక ప్రజల నుంచి నిరసన సెగ తగిలింది. మేము సిద్ధం బస్సుయాత్ర శనివారం రాతన,తుగ్గలి మీదుగా జొన్నగిరి గ్రామానికి మద్యాహ్నం చేరుకుంది. బస్సుయాత్రలో సిఎం జగన్ వస్తున్నారని తెలుసుకున్న స్థానికులు నీళ్ల బిందెలతో రోడ్లపైకి వచ్చి బస్సుకు అడ్డంగా చొచ్చుకెళ్లేందుకు ప్రయత్నించారు. జొన్నగిరి గ్రామం సమస్యలకు నిలయంగా మారిందని సిఎం దృష్టికి తీసుకెళ్లారు. పేరుకు మాత్రమే ఎమ్మెల్యే దత్తత గ్రామం కానీ ఇక్కడ సమస్యలు మాత్రం ఎమ్మెల్యేకు పట్టవని ఎమ్మెలే య్ దత్తత గ్రామం ఏ మాత్రం అభివృద్ధికి నోచుకోలేదని సిఎం దృష్టికి తీసుకెళ్లారు. గ్రామంలో నెలకొన్న నీటి సమస్యను పలుమార్లు ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్లిన కానీ సమస్య నేటికీ పరిష్కరించలేదంటూ సిఎం దగ్గర స్థానికులు వాపోయారు. జొన్నగిరి పరిసర ప్రాంతాలలో ఎక్కడ కూడా నీటి చుక్క లేక నీటి సమస్య తీవ్రంగా వెంటాడుతుందని స్థానికులు సిఎం దృష్టికి తీసుకెళ్లారు. కనీసం జొన్నగిరి చెరువులో నీటిని నింపి గ్రామంలో నెలకొన్న తాగునీటి సమస్య పరిష్కరించాలని సిఎం జగన్‌ను కోరారు.

## తల్లిదండ్రుల జ్ఞాపకార్థం సేవే పరమావధి....

-34 సంవత్సరాలుగా చెవిటి, మూగ చిన్నారులకు ఉచిత వైద్యం



**నంద్యాల విద్య, మార్చి 30, ప్రభాతవార్తః** తల్లిదండ్రులను జ్ఞాపకార్థం చేసుకొని 34 సంవత్సరాలుగా పుట్టుకతో మూగ, చెవిటి పిల్లలకు ఉచిత వైద్యం అందిస్తున్న నంద్యాల డాక్టరు చిత్తలూరి మధుసూదన్‌రావుకు తెలుగు రాష్ట్రాల్లో మొట్ట మొదటి లైఫ్ అచ్యూవ్‌మెంట్ అవార్డు రావడం మన జిల్లాకే గర్వకారణమని శ్రీరామకృష్ణ విద్యాసంస్థల చైర్మన్ డా.జి.రామకృష్ణారెడ్డి పేర్కొన్నారు. కళాశాలలో శనివారం అవార్డు గ్రహీతకు సన్మాన కార్యక్రమం నిర్వహించారు. చైర్మన్ జి రామకృష్ణారెడ్డితో పాటు సెక్రెటరీ విజయకుమారి, డైరెక్టరు హేమంత్‌రెడ్డి, మేనేజర్ ప్రగతిరెడ్డి, అవార్డు గ్రహీత డా.మధుసూధన్, డా.సింధు, డా.వసుంధర, డా.మణిదీఫ్‌లు పాల్గొన్నారు. వారు మాట్లాడుతూ వృత్తి రీత్యా వైద్యులైన సామాజిక సేవల్లో ఉంటూ కళారాధన కార్యక్రమాలు చేపడుతూ హిందూ శ్మశానవాటికలు సొంత ఖర్చుతో బాగుచేశారన్నారు. వేసవి కాలంలో ఉచిత వైద్యశిబిరాలు ఏర్పాటు చేసి ఉచితంగా వైద్యం అందించడం గర్వకారణమన్నారు. ఈ34 సంవత్సరాల కాలంలో 1000 మంది పుట్టుకతో ఉన్న చెవిటి, మూగ పిల్లలకు ఉచితంగా చికిత్స అందించడం గర్వకారణం అన్నారు. సన్మానగ్రహీత మాట్లాడుతూ ప్రతివ్యక్తి తనను తాను మూడు ప్రశ్నలు వేసుకోవాలని నా వల్ల సమాజానిక ఏమైనా ఉపయోగం ఉందా అని రెండవది నావల్ల కుటుంబానికి న్యాయం జరిగిందా అని, నా వల్ల నాకు ఏమైనా ఉపయోగం ఉందా అనే ప్రశ్నలు వేసుకొని నడుచుకోవాలని సూచించారు. అనంతరం ఘనంగా సన్మానించారు. రామకృష్ణ డిగ్రీ కళాశాల పూర్వ విద్యార్థుల నిధి నుంచి నవసమాజ నిర్మాణ సమితికి రూ.50 వేలను పూర్వవిద్యార్థుల సంఘం సెక్రెటరీ ఇంతియాజ్ అహమ్మద్, మధుబాస్కర్, చిలకల బాలరాజు, జాఫర్ ఉశేన్‌లు కళాశాల చైర్మన్‌కు అందజేశారు. కార్యక్రమంలో డిగ్రీ కళాశాల విద్యార్థులు, అధ్యాపకులు పాల్గొన్నారు.

## విజయవంతంగా రన్ ఫర్ జీసస్




**కర్నూలు న్యూసిటి, మార్చి 30, ప్రభాతవార్తః** నగర యూనిటెడ్ చర్చిల అధ్వర్యంలో సిటి పాస్టర్ అసోసియేషన్ సహకారంతో శనివారం రాకుడ్ చర్చి నందు రన్ ఫర్ జీసస్ ర్యాలీ నిర్వహించారు. కమిటీ చైర్మన్ రెవ. ఆర్ ఆర్ డి సజీవరాజు జెండా ఊపి ప్రారంభించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ ఏసు మరణం సకల లోక పాపుల రక్షనరథం జరిగిందని పునరుత్థానమును లోకానికి చాటిచెప్పినట్లు రన్ యొక్క ముఖ్య ఉద్దేశమన్నారు. యువతను అధ్యాత్మిక సన్మార్గంలో నడుపుటకు క్రైస్తవుల ఐక్యత కోసం ర్యాలీ నిర్వహిస్తున్నట్లు తెలిపారు. కర్నూలు పట్టణ క్రైస్తవులు ఎక్కువ సంఖ్యలో హాజరయి విజయవంతం చేశారన్నారు. ఈకార్యక్రమం రాకుడ్ చర్చి నుంచి ప్రారంభమయి మౌర్యా ఇన్ రాజ్ విహార్ సెంటర్ కలెక్టరేట్ మీదుగా ప్రార్థనమందిరం చర్చి సి క్యాంపు నందు ముగిసింది. ఈకార్యక్రమంలో స్టాంటల్ మెమోరియల్ చర్చి కొరియోగ్రఫీ ఆకట్టుకుంది. కార్యక్రమంలో కోల్స్ చర్చి అధ్యక్షులు అబ్రహం లింకన్, రేవ్ ఫ్రిడి పాల్, సురేష్, డేవిడ్ పాల్, సిటి పాస్టర్ అసోసియేషన్ కార్యదర్శి ఆర్ దాసు హోసన్న మందిర్ సంఘ కాపరి ఫ్రైడిపాల్, రాకుడ్ సంఘం అధ్యక్షులు అధ్యక్షులు ఆనందరావు, కోల్స్ సునీల్ కోల్స్ చర్చి సంఘ కాపరులు, ఎస్ జె జీవన్,రెవ. అనిల్‌కుమార్ శామ్యూల్, కల్వరి టెంపుల్ సంఘ కాపరి వేణు బాలరాజు, రన్ ఫర్ జీసస్ కార్యదర్శి జయాకర్, ట్రెజరర్ సురేష్, భాను, జైపాల్ అరుణ్ పాల్గొన్నారు. వీధుల గుండా క్రీస్తు నామస్మరణతో కరూ ్నలు నగర కూడళ్లు మారుమ్రోగాయి.

## కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడిగా వై సాయినాథ్

**ఆదోని రూరల్,మార్చి 30,ప్రభాతవార్త :** కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు షర్మిల ఆదేశాల మేరకు జిల్లా అధ్యక్షులు బాబురావు సూచన మేరకు ఆదోని పట్టణ అధ్యక్షుడిగా వై సాయినాథ్‌ను నియమించినట్లు నియోజకవర్గ ఇంచార్ ్జ నీలకంతప్ప తెలిపారు. శనివారం స్థానిక కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో పాత్రికేయుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీలో పనిచేసే ప్రతి కార్యకర్తకు ప్రజాసేవకు తగ్గ గుర్తింపు లభిస్తుందన్నారు. దేశంలో కాంగ్రెస్‌కు ప్రజల ఆదరణ పెరిగిందని రాహుల్‌గాంధీ పాదయాత్రతో యువత చైతన్యంతో పాల్గొంటున్నారన్నారు. కేంద్రంలో కాంగ్రెస్ విజయఢంక మోగిస్తుందన్నారు. పట్టణ ఉపాధ్యక్షులుగా రామన్న యాదవ్,పట్టణ ప్రధాన కార్యదర్శిగా మొహమ్మద్ ఫరూక్,ఎస్‌సి సెల్ పట్టణ అధ్యక్షుడిగా మాణిక్యరాజులకు నియామకపత్రం అందచేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో రాష్ట్ర యువజన కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి మారుతిరావు,ఐఎన్‌టియుసి జయరాం, మద్దిలేటి,బండారి తాయన్న తదితరులు పాల్గొన్నారు.

## ముందస్తు అడ్మిషన్లు నిర్వహిస్తున్న విద్యాసంస్థలపై చర్యలు తీసుకోవాలి



**ఆదోని రూరల్,మార్చి 30,ప్రభాతవార్త :** పట్టణంలో నారాయణ,చైతన్య,భాష్యం స్కూల్స్‌లో అక్రమంగా ముందస్తు అడ్మిషన్లు నిర్వహిస్తున్నారని ఈ విద్యాసంస్థలపై చర్యలు తీసుకోవాలని డిఎస్ఎఫ్ జిల్లా ఉపాధ్యక్షులు ధణాపురం ఉదయ్ అన్నారు. శనివారం డిఎస్ఎఫ్ ఆద్వర్యంలో స్థానిక ఆర్ట్స్ కాలేజీ లైబ్రరీ దగ్గర ప్రెస్ మీట్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఉదయ్ మాట్లాడుతూ పట్టణంలో ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా వచ్చే అకాడమీకేర్ అడ్మిషన్లు ముందస్తు నిర్వహిస్తున్న స్కూళ్లలో విద్యార్థులకు,తల్లిదండ్రులకు మాయమాటలు చెప్పి ముందస్తుగా అడ్మిషన్లు నిర్వహిస్తున్న విద్యాసంస్థలపై చర్యలు తీసుకోవాలన్నారు. ఉన్నతవిదా ్యధికారులు ఇప్పటికైనా కళ్లు తెరిచి పట్టణంలోని నారాయణ,చైతన్య,భాష్యం స్కూళ్లపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో పాఠశాలల ముందు ధర్నాలు నిర్వహిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో డిఎస్ఎఫ్ నాయకులు మహేష్,అరవింద్, విక్రమ్,హనుమేష్,రమణ తదితరులు పాల్గొన్నారు.

## నాతండ్రి చేసిన అభివృద్ధిని చూసి ఓటువేయండి

-వైఎస్సార్‌సీపీ యువ నాయకుడు బుగ్గన అమర్నాథ్

**బేతంచెర్ల, మార్చి 30, ప్రభాతవార్తః** రాష్ట్ర ఆర్థికమంత్రిగా నా తండ్రి బుగ్గన రాజేంద్రనాద్ మీ గ్రామాల వల్ల చేసిన అభివృద్ధిని చూసి రాబోయే ఎన్నికల్లో ఫ్యాన్ గుర్తుపై ఓటువేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని వైఎస్సార్‌సీపీ యువ నాయకుడు బుగ్గన అర్జున అమర్నాథ్ ఓటర్లను కోరారు. శనివారం మండల పరిధిలోని గోరుమానుకొండ తాండలో ఎంపీపీ బుగ్గన నాగభూషణంరెడ్డి, రాష్ట్ర గిండ్డంగుల శాఖ డైరెక్టరు బాబురెడ్డి గోరుమాన్‌కొండ సర్పంచ్ కోడె వెంకటేశ్వర్లుతో కలిసి గడప గడపకు వెళ్లి ప్రచారం నిర్వహించారు. ఈసందర్భంగా గోరుమాన్‌కొండ ప్రాంతంలో అనేక విద్యాసంస్థలను అత్యంత తక్కువ కాలంలో ఆర్థికమంత్రి బుగ్గన రాజేంద్రనాథ్ తీసుకురావడం జరిగిందన్నారు. ఇందులో భాగంగా మహాత్మజ్యోతిరావు పూలే గురుకుల పాఠశాల, పాలిటెక్నిక్ కళాశాల, ఐటిఐ, ఎంఎస్ఎంఈ లను తీసుకురావడంతో ఈప్రాంతం అంతా భూముల విలువ అమాంతంగా పెరిగిందన్నారు. వీటితో పాటు మీ పిల్లలు ఉన్నత విద్యలు అభ్యసించేందుకు కావాల్సిన అన్ని విద్యాసంస్థలు ఇక్కడనే నెలకొల్పడం జరిగిందన్నారు. త్వరలోనే వాటర్ గ్రీడ్ ద్వారా తాగునీటి సరఫరా ప్రారంభం కానుందన్నారు. అలాగే రోడ్లు, అన్ని రకాల అభివృద్ధి చేయడం జరిగిందన్నారు. మరోమారు తన తండ్రి బుగ్గనను గెలిపించడం ద్వారా మీ గ్రామంతో పాటు నియోజకవర్గ అభివృద్ధికి తోడ్పాటు అందించినట్లు అవుతుందని ప్రతిఒక్కరు గుర్తించాలని ఆయన కోరారు. వారితో పాటు వీరభద్రుడు, బాబు, రాము నాయక్, కృష్ణానాయక్, బాలు నాయక్, హేమ్లా నాయక్, హరి, బుగ్గన సునీల్‌కుమార్‌రెడ్డి, ఎద్దుల సురేంద్రనాథ్‌రెడ్డి, రామనాథం, రుద్రవరం నారాయణ, మురళీకృష్ణ తదితరులు పాల్గొన్నారు.



## చంద్రబాబుకు ఓటుతో బుద్ధి చెబుతాం..!

**- ఎమ్మెల్యే అభ్యర్థిని హేళన చేయడం తగదు..**



**పెద్దకడుబూరు, మార్చి 30, ప్రభాతవార్త :** టిప్పర్ నడుపుకుని జీవనం సాగిస్తున్న పేద దళిత బిడ్డకు సిఎం జగన్ వచ్చే ఎన్నికల్లో అనంతపురం జిల్లా సింగనమల్ల వైసిపి ఎమ్మెల్యే అభ్యర్థిగా వీరాంజనేయులును ప్రకటించగా దీనిని జీర్ణించుకోలేని చంద్రబాబు హేళన చేయడం తగదని దళితులంతా చంద్రబాబుకు ఓటుతో బుద్ధి చెబుతామని వైసిపి ఎస్‌సి సెల్ జిల్లా అధ్యక్షులు రామాంజనేయులు, ప్రధాన కార్యదర్శి కల్లుపోతుల సురేష్‌లు అన్నారు. శనివారం వారు విలేకర్లతో మాట్లాడుతూ చంద్రబాబు ఎస్‌సిలను రాజకీయంగా ఎదగనీయకుండ అన్యాయం చేశారని టిప్పర్ డ్రైవర్‌కు ఎమ్మెల్యే సీటు ఇస్తే తప్పేంటని వారు ప్రశ్నించారు. తమ నేత జగన్‌మోహన్‌రెడ్డి అన్ని కులాలకు ప్రాధాన్యత ఇస్తున్నారని డబ్బులు చూసి సీట్లు ఇవ్వడం లేదని సామాజిక న్యాయంతో కూలీలకు సైతం ఎమ్మెల్యే టికెట్లు ఇచ్చిన ఘనత సిఎం జగన్‌కే దక్కిందన్నారు. చంద్రబాబుకు ఎస్‌సిలపై ఉన్న నైజం ఇప్పుడు బయటపడిందని వీరాంజనేయులును టిప్పర్ డ్రైవర్, వేలి ముద్రగాడు అంటూ చేసిన వ్యాఖ్యలను తీవ్రంగా ఖండిస్తున్నామని మరోసారి ఈ వ్యాఖ్యలు చేస్తే సహించమన్నారు. ఇప్పటికైనా ఎస్‌సిలకు చంద్రబాబు క్షమాపణ చెప్పాలని వారు డిమాండ్ చేశారు.

## వైసిపి సీనియర్ నాయకులు మృతి



**నందికొట్కూరు, మార్చి 30, ప్రభాతవార్త:** పట్టణంలోని వైసిపి సీనియర్ నాయకులు శావోలు చంద్రారెడ్డి శనివారం తెల్లవారుజామున గుండెపోటుతో మృతి చెందారు. ఈ విషయం తెలిసిన వెంటనే శాప్ చైర్మన్ మరియు యువజన విభాగం అధ్యక్షులు బైరెడ్డి సిద్దార్థరెడ్డి మృతదేహాన్ని సందర్శించి పూలమాలలు వేసి నివాళీలు అర్పించి కుటుంబసభ్యులను పరామర్శించారు. చంద్రారెడ్డి మృతి వైకాపాకు తీరని లోటని ఆయన పార్టీకి ఎంతో కాలంగా సేవలందించారని తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ దాసి సుధాకర్‌రెడ్డి, కౌన్సిలర్ మండడి వాణి, వైకాపా నాయకులు ఎక్కలదేవి చంద్రమౌళీ, మండడి రవీంద్రారెడ్డి, శేషిరెడ్డి, అల్వాల రాంమూర్తి, వేంకటేశ్వర్లు, వి.ఆర్.శ్రీను తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా శ్రీ సుయతీంద్రతీర్థుల మధ్యారాధన వేడుకలు



**మంత్రాలయం, మార్చి 30, ప్రభాతవార్త:** ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన మంత్రాలయం శ్రీ రాఘవేంద్రస్వామి మఠంలో మంత్రాలయం నవనిర్మాత, పూర్వపు పీఠాధిపతి అయిన శ్రీ సుయతీంద్రతీర్థుల మధ్యారాధన వేడుకలు శనివారం ఘనంగా జరిగాయి. శ్రీమఠ ం పీఠాధిపతి శ్రీ సుబుదేంద్రతీర్థుల ఆధ్వర్యంలో ఈ వేడుకలు నిర్వహి ంచారు. ఈ పూజల్లో భాగంగా శ్రీ సుయతీంద్రతీర్థుల బృందా వనానికి పీఠాధిపతి ప్రత్యేక పూజలు చేశారు. సుప్రభాతసేవ, నిర్మల విసర్జన సేవ, రాయర పాదపూజ, అష్టోదకం, కనాకాభిషేకం, మహా పంచామృతాభిషేకం చేశారు. శ్రీ సుయతీంద్రతీర్థుల బృందావనాన్ని ప్రత్యేకంగా అలంకరించారు. శ్రీమఠం ప్రాకారంలో అశేష భక్తుల మధ్య మహా రథోత ్సవం నిర్వహించారు. తరలివచ్చిన భక్తులకు పీఠా ధిపతి ఫల, పుష్ప, మంత్రాక్షితలతో ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో పండితకేసరి, రాష్ట్రపతి అవార్డు గ్రహీత రాజా ఎస్ గిరియాచార్, ఏఏఓ మాధవశెట్టి, మేనేజర్‌లు ఎస్‌కె శ్రీనివాసరావు, వెంకటేష్‌జోషి, జోనల్ మేనే.ర్ శ్రీపతి ఆచారి, అసిస్టెంట్ మేనేజర్ ఐపి నరసింహమూర్తి, పిఆర్‌ఓ వ్యాసరాజాచారి. ద్వారపాలక అనంతస్వామి అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

## డిగ్రీ కళాశాలకు 100 కుర్చీలు ఇచ్చిన దాత

**నందికొట్కూరు, మార్చి 30, ప్రభాతవార్త:** పట్టణంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాల నూతన సెమినార్ భవనానికి విద్యార్థుల సౌకర్యార్థం శ్రీరామ థియేటర్ అధినేత మండ్లెం రామిరెడ్డి 100 కుర్చీలను ఉచితంగా అందజేశారు. శనివారం జరిగిన ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్. సునీత విద్యను ప్రోత్సాహించేందుకు దాత రామిరెడ్డి మంచి హృదయంతో విద్యార్థులు ఇబ్బందులు పడకుండా తన వంతు సహాయంగా కుర్చీలు ఇవ్వడం హర్షణీయమన్నారు. దాత రామిరెడ్డి మాట్లాడుతు గ్రమీణ పట్టణ ప్రాంత విద్యార్థులు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా చక్కగా చదువుకొని మంచి పేరు తెచ్చుకోవాలని తన వంతు సహాయ సహకారాలు అందిస్తానని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు డా.ఎం.అన్వర్‌హుశ్సేన్, లైబ్రెరియన్ రవి, విద్యార్థులు పాల్గొన్నారు.

## దుర్గా భోగేశ్వరస్వామి సన్నిధిలో నంద్యాల డీయస్పీ



**గడివేముల, మార్చి30, ప్రభాతవార్త;** మండలంలోని దుర్గా భోగేశ్వ రస్వామివారిని శనివారం నంద్యాల డీయస్పీ సంతోష్‌కుమార్‌శర్మ కుటుంబ సమేతంగా దర్శించుకున్నారు. స్వామివారికి పూజలు చేసి మొక్కులు చెల్లించుకున్నారు. ఆయన రాకను గమనించిన ఆలయ అర్చకులు, ఆలయ అధికారులు ఆలయ మర్యాదలతో స్వాగతం పలికారు. తీర్థ ప్రసాదాలను అందజేశారు. ఈ సందర్భంగా డీయస్పీ మాట్లాడుతూ దుర్గా భోగేశ్వరస్వామి వారిని దర్శించుకోవడం సంతోషంగా ఉందన్నారు.

# రాబోయే తరానికి 'గౌతం' ఓ యువనేత

**డోన్, మార్చి 30, ప్రభాతవార్త :** రాబోయే తరానికి ఒక మంచి యువనేత డోన్ నియోజకవర్గానికి తయారయ్యాడు. ప్రజలతో మమేకమయే తీరు, కార్యకర్తలకు బరోసా ఇచ్చే విదానం కలగలిపి ఇంతటి చిన్నవయస్సులో రాజకీయాలపట్ల అమితాసక్తి కల్గిన మంచి నాయకుడిని ఈ ప్రాంతం గౌతంరెడ్డి రూపంలో చూడబోతోందని బనగానపల్లి టిడిపి ఇన్‌చార్జి బిసి జనార్దన్‌రెడ్డి వెల్లడించారు. కోట్ల సూర్య, దర్మారం సుబ్బారెడ్డిల ఆత్మీయకలయికకు అధిష్టానం సంధానకర్తగా హాజరైన బిసి జనార్దన్‌రెడ్డి బహిరంగసభలో మాట్లాడుతూ సుబ్బారెడ్డి తనయుడైన గౌతంరెడ్డిని గత రెండున్నర సంవత్సరాలుగా తాను ప్రత్యక్షంగా చూస్తున్నానని చెప్పారు. ఈ కాలం యువత రాజకీయాలపట్ల ఆసక్తిని కనబర్చడం లేదని అయితే గౌతం



చూపిస్తున్న చొరవను తాను ప్రత్యక్షంగా ఎన్నో పర్యాయాలు చూడగలిగానని ఇప్పుడే తనకు బాగా అర్థమయ్యిందని రాబోయే తరానికి డోన్ నియోజకవర్గానికి ఒక మంచి యువనేతగా ఎదిగితీరుతాడన్న నమ్మకం అమితంగా వుందంటూ కితాబునిచ్చారు. ఇప్పటికే రాజకీయం బాగా వంటపట్టిందని సమస్యలపట్ల ఆవలోకనం చేసుకునే తీరు కార్యకర్తలతో మమేకమయ్యే విదానం, పార్టీ ఆదేశాలను అమలుపర్చే తీరు చాలా బాగుందన్నారు. రాజకీయంగా ఉన్నతస్థాయికి ఎదిగే లక్షణాలు అన్నీకూడా స్పష్టంగా తనకు కన్పిస్తున్నాయని బిసి జనార్దన్‌రెడ్డి అన్నారు. ఆ సమయంలో వేదికపై మాజీ కేంద్రమంత్రి కోట్ల సూర్య, టిడిపి జిల్లా అద్యక్షులు మల్లెల రాజశేఖర్‌రెడ్డి, ఎంపి అభ్యర్థి బైరెడ్డి శబరి, దర్మారం సుబ్బారెడ్డి, కోట్ల తనయుడు కోట్ల రాఘవేంద్రరెడ్డి తదితరులు ఉన్నారు.

## వైసీపీకి ఓటు అడిగే అర్హత లేదు - భూమా అఖిలప్రియ



**చాగలమర్రి, మార్చి30, ప్రభాతవార్త:** వైసీపీ ప్రభుత్వం మేనిఫెస్టోలో పెట్టిన అంశాలను అమలు చేసిన తరువాతే ఓట్లు అడుగుతానని చెప్పి జగన్‌మోహన్‌రెడ్డి ప్రభుత్వానికి ఓట్లు అడిగే అర్హత లేదని మాజీ మంత్రి భూమా అఖిలప్రియ విమర్శించారు. శనివారం స్థానిక న్యూ బిల్డింగ్, శ్రీనివాస నగర్‌లలో బాబు ష్యూరిటీ భవిష్యత్తుకు గ్యారెంటీ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి వచ్చిన ఆమెకు రాష్ట్ర టీడీపీ మైనార్టీసెల్ ఉపాధ్యక్షులు ఎంఎస్ అన్సర్ బాషా, యూనిట్, 4వ ఎంపిటిసి ఇన్‌చార్జ్ జెట్టి నాగరాజుల ఆధ్వర్యంలో టీడీపీ నాయకులు, కార్యకర్తలు ఘన స్వాగతం పలికారు. అలాగే స్థానిక బిందెషావలి దర్గాలో ప్రత్యేక ఫాతేహాలు సమర్పించారు. అనంతరం ఇంటింటికి తిరిగి బాబు ష్యూరిటీ భవిష్యత్తుకు గ్యారెంటీ నిర్వహించి సూపర్‌సిక్స్ పథకాలను వివరించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి ఇచ్చిన మాట నెరవేర్చకుండా అన్ని సభల్లో చెప్పిన అబద్దాలే చెప్పుకుంటూ పబ్బం గడుపుతున్నారని విమర్శించారు. నాడు ప్రజా సంకల్పయాత్రలో తమ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే దశలవారిగా మద్యం నిషేధం, ఉద్యోగస్తులకు సీపీఎస్ రద్దు, ప్రాజెక్టులు, నిరుద్యోగ యువతకు ఉద్యోగాలు, జాబ్ క్యాలెండర్, రైతులకు ప్రత్యేక నిధి లాంటి ఎన్నో హామీలను ఇచ్చి మాట తప్పారని గుర్తు చేశారు. జగన్ నైజం మాట తప్పడం మడమ తిప్పడం తప్ప మరొకటిలేదన్నారు. రాష్ట్రవ్యాప్తంగా యువత జగన్ అధికారంలోకి వస్తే పరిశ్రమలు వచ్చి ఉద్యోగాలు వస్తాయని ఆశపడ్డారని జగన్‌మోహన్‌రెడ్డి మాత్రం రాష్ట్ర వ్యాప్తంగా గంజాయి మాత్రం తెచ్చి పెట్టారన్నారు. చంద్రబాబు ప్రశపెట్టిన సూపర్‌సిక్స్ పథకాలను పూర్తిగా ప్రజల్లోకి తీసుకువెళ్లామని బాబు వస్తే యువతకు జాబ్‌లు వచ్చి రా ష్ట్రం అభివృద్ధి చెంది సంక్షేమ పథకాలు అందుతాయని ప్రజలు కోరుకుంటున్నరన్నారు. రాబోవు ఎన్నికల్లో కూటమి అభ్యర్థులు విజయం సాధించి ప్రభుత్వం ఏర్పాటు చేసి నిరుపేదలందరికి సంక్షేమ పథకాలు అందజేయడం జరగడం ఖాయమన్నారు. గతంలో టీడీపీ ఇచ్చిన పథకాలను పేర్లు మార్చి ప్రజలకు అందిస్తున్నరన్నారు. రాబోవు ఎన్నికల్లో ప్రజలందరు వైసీపీ ప్రభుత్వానికి బుద్ధి చెప్పి సైకిల్ గుర్తుకు ఓటువేసి గెలిపించాలని ఆమె కోరారు. ఈ కార్యక్రమంలో కొలిమి ఉసేన్ వలి, కొలిమి షరీఫ్, జెట్టి ప్రసాద్, జెట్టి బాలుడు, జెట్టి సురేష్, జెట్టి కుమార్, కెఆర్‌కె రవి, సల్ల నాగరాజు, మౌలాలి, అనిఫ్, ముల్లా అజీమొహిద్దిన్, ఆకుల ఇర్షాద్, షబుల్ మొహిద్దీన్, నాగూర్, బషీర్, వెంకటయ్య, కరీముల్లా, టైలర్ ఖాదర్, రాజేష్, బారిక్ చామాల్ మాబాషా తదితరులు పాల్గొన్నారు.

## ప్రజలు సీఎం జగన్‌ను నమ్మే స్థితిలో లేరు : మాండ్ర



**నందికొట్కూరుటౌన్, మార్చి 30, ప్రభాతవార్త :** ప్రజలు సీఎం జగన్మోహన్‌రెడ్డిని నమ్మే స్థితిలో లేరని నంద్యాల పార్లమెంట్ టీడీపీ ఇన్‌చార్జ్ మాండ్ర శివానందరెడ్డి అన్నారు. మండలంలోని అల్లూరు గ్రామంలోని తన స్వగృహంలో శనివారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాండ్ర మాట్లాడుతూ దివంగత ముఖ్యమంత్రి వైయస్.రాజశేఖరరెడ్డిని చూసిన జనం, ఆయన తనయుడు ఒక్క ఛాన్స్ ఇవ్వాలని ప్రాధేయపడడంతో నమ్మి గత ఎన్నికల్లో ఓట్లు వేసి మోసపోయారన్నారు. గత ఎన్నికల్లో ఓట్ల కోసం పాదయాత్రలు చేసిన జగన్మోహన్‌రెడ్డి, అధికారంలోకి వచ్చిన వెంటనే ప్రజలకు కన్పించకుండా ప్యాలస్‌కే పరిమితమయ్యాడన్నారు. పాలన అంతా ఆయన నమ్మినబంట్లకు అప్పగించడంతో వారు ఇస్టానుసారంగా వ్యవహరించడంతో వ్యవస్థ గాడి తప్పిందన్నారు. ఇబ్బడిముబ్బడిగా అప్పులు చేయడం, ప్రణాళిక లేకుండా వివిధ శాఖలకు చెందిన మొత్తాన్ని మరో శాఖలకు మళ్లించి వాడుకోవడం, ప్రజలను మభ్యపెట్టేందుకు సంక్షేమం పేరుతో బటన్‌లు నొక్కడం వంటివి చేయడంతో ఆర్థిక వ్యవస్థ ఛిన్నాభిన్నం అయిందన్నారు. దీంతో ఎన్నడూ లేని విధంగా ప్రభుత్వ ఉద్యోగులకు కూడా కనీసం నెల మొదటి రోజు జీతాలు ఇవ్వలేని స్థితిలో ప్రభుత్వం ఉందన్నారు. బ్యాంకులలో రుణాలు తీసుకున్న ప్రభుత్వ ఉద్యోగులు జీతాలు రాకపోవడంతో సకాలంలో అప్పులు చెల్లించకపోవడంతో అపరాధ వడ్డీలతో పాటు సిబిల్ స్కోర్ కూడా తగ్గిపోవడంతో చాలా మంది ఉద్యోగులు మానసికంగా కుంగిపోతున్నారన్నారు. గతంలో టీడీపీ హయాంలో ఎన్నడూ ఉద్యోగుల జీతాల విషయంలో ఇలాంటి పరిస్థితి తలెత్తలేదన్నారు. ఎక్కడ చూసినా వైసీపీ అసమర్థ పాలన పైనే చర్చ జరుగుతుందన్నారు. గ్రామపంచాయతీల విషయం అయితే మరీ దారుణంగా ఉందన్నారు. గ్రామాలాభివృద్ధికి నిధులు మంజూరు చేయకపోవడంతో సర్పంచ్‌లు గ్రామాల్లో తలెత్తుకుని తిరుగలేకపోతున్నారన్నారు. వైసీపీ ఐదేళ్ల పాలనలో ఒక్క సాగునీటి ప్రాజెక్టు కూడా పూర్తి చేయలేకపోయారని, అది అలా ఉంచితే ఇప్పుడు ఎక్కడ చూసినా ప్రజలకు కూడా కనీసం తాగునీరు కూడా ఇవ్వలేని పరిస్థితి నెలకొందన్నారు. ఈ సమావేశంలో తెదేపా ఎమ్మెల్యే అభ్యర్థి గిత్తా జయసూర్య, మార్కెట్‌యార్డు మాజీ చైర్మన్ గుండం రమణారెడ్డి, టీడీపీ నాయకులు మాండ్ర సురేంద్రనాథరెడ్డి, సత్యంరెడ్డి, మహేశ్వరరెడ్డి, శివరామిరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## వైభవంగా సాగిన శ్రీ గోరంట్ల లక్ష్మీమాధవుల రథోత్సవ వేడుకలు



**కోడుమూరు, మార్చి 30, ప్రభాతవార్త :** కర్నూలు జిల్లా కోడుమూరు మండలం గోరంట్ల గ్రామంలో వెలసిన శ్రీలక్ష్మీమాధవుల రథోత్సవ వేడుకలు శనివారం అంగరంగ వైభవంగా సాగింది. ఈ వేడుకలను తిలకించేందుకు జిల్లాలోని ఆయా గ్రామాల నుంచి ప్రజలుభారీగా తరలి వచ్చి గోరంట్ల మాధవులను దర్శించుకొని స్వామి కృపకు పాత్రులయ్యారు. ఈ రథోత్సవ కార్యక్రమాలకు కుడా చైర్మన్ కోట్ల హర్షవర్ధన్‌రెడ్డి, కోడుమూరు అసెంబ్లీ వైసీపీ అభ్యర్థి ఆదిమూలపు సతీష్ హాజరై స్వామి సన్నిధిలో ప్రత్యేక పూజలు గావించారు. ఈ ఉత్సవాలు ఈ నెల 22వ తేది నుంచే స్వామి వారి బ్రహోత్సవ వేడుకలు ప్రారంభమయ్యాయి. ఈ ఉత్సవాలు వచ్చె నెల 1వ తేదిన జరిగే స్వామి వసంతోత్సవంతో వేడుకలు ముగియనున్నాయి. ప్రతి ఏటా ఈ మాదిరిగానే ఈ ఏడాది కూడా స్వామి వారి బ్రహోత్సవ వేడుకలకు జనం భారీగా తరలివచ్చారు. ఈ ప్రాంత పరిధిలోని గోరంట్ల మాధవుల బ్రహోత్సవాల వేడుకలు ప్రజలకు అపరమైన నమ్మకంతో దేవ దేవుని వేడుకలు సాం ప్రదాయ పద్ధతులతో నిర్వహిస్తూ స్వామి విశిష్టతను చాటుకుంటారు. ఎంతో సుప్రసిద్ధమైన స్వామి వారి రథోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి.

## విధుల్లో అందరి అభిమానాలు పొందడం అదృష్టం

**-డిపిఆర్ కార్యాలయంలో సూపర్‌వైజర్ పదవి విరమణ**



**నంద్యాల విద్య, మార్చి 30, ప్రభాతవార్త:** సమాచార పౌర సంబంధాల శాఖలో వివిధ హోదాల్లో మూడ దశాబ్దాలకు పైగా పనిచేసి నంద్యాల డిపిఆర్ఓ కార్యాలయంలో పదవి విరమణ చేస్తున్న ఏవి సూపర్‌వైజర్ డి శ్రీనివాసులుకు కార్యాలయ సిబ్బంది ఘనంగా విడ్కోలు పలికారు. శనివారం కలెక్టరేట్‌లోని కార్యాలయంలో విడ్కోలు సభ నిర్వహించారు. డిపిఆర్ఓ మల్లిఖార్జునయ్య అధ్వర్యంలో ఈసన్మాన కార్యక్రమం జరిగింది. 1991లో పబ్లిసిటి అసిస్టెంట్‌గా విధుల్లో చేరి వివిధ హోదాల్లో పనిచేసి ప్రతిఒక్కరితో సన్నిహిత సంబంధాలు ఏర ్పరుచుకొని అందరి మన్ననలు పొందారని పేర్కొన్నారు. విధుల్లో అందరి అధారాభిమానాలు పొందడం అదృష్టంగా భావించాలన్నారు. పనిచేసిన ప్రతి ప్రదేశంలో వివాదరహితుడిగా ఉండడమే కాకుండా అందరితో మంచిగా ఉండి విధులను సమర్థవతంగా నిర్వహించారని ఆయనను ఆదర్శంగా తీసుకోవాలని సూచించారు. కార్యాలయ సీనియర్ అసిస్టెంటు వరప్రసాద్, జూనియర్ అసిస్టెంటు రాంచరణ్, టైపిస్టులు సందీప్‌కుమార్, దాది పుల్లయ్య, శ్రీనాథ్, సిబ్బంది శాలువ కప్పి సన్మానించారు. కార్యక్రమంలో పలువురు పాల్గొన్నారు.

## ఊహాగానాలకు తెరదించిన మాజీ ఎంపిపి ఎస్ నాగరత్నమ్మ

**:- మాజీ ఎంపిపి ఎస్ నాగరత్నమ్మ**



**పత్తికొండ, మార్చి 30, ప్రభాతవార్త :** పత్తికొండ వైసిపి సీటు ఆశించిన మాట వాస్తవమేనని మాజీ ఎంపిపి ఎస్ నాగరత్నమ్మ, కెడిసిసి మాజీ వైస్ చైర్మన్ రామచంద్రరెడ్డిలు అన్నారు. శనివారం వారి స్వగృహం నందు ప్రభాతవార్తతో వారు మాట్లాడుతూ పత్తికొండ వైసిపి టికెట్ ఆశించిన మాట వాస్తవమేనని కానీ సిట్టింగ్ ఎమ్మెల్యే కంగాటి శ్రీదేవికి ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి రెండోసారి అవకాశం ఇచ్చారని ఎస్సార్ కుటుంబాన్ని నమ్ముకున్న నియోజకవర్గ కార్యకర్తలు, అభిమానులు నిరాశ చెందనవసరం లేదని ఆదివారం ఎమ్మిగనూరులో జరిగిన సిద్ధం సభకు హాజరైన సందర్భంగా అలాగే పత్తికొండ సమీపంలో బస చేసిన జగన్‌మోహన్‌రెడ్డిని కలవడం జరిగిందని జగన్‌మోహన్‌రెడ్డి ఎస్సార్ కుటుంబానికి ఎల్లప్పుడు వెన్నుదన్నుగా ఉంటానని సిట్టింగ్ ఎమ్మెల్యేకు సహకరించాలని రాబోవు రోజుల్లో మంచి అవకాశాలను కల్పిస్తామని హామీ కూడా ఇవ్వడం జరిగిందని ఎస్సార్ కుటుంబాన్ని నమ్ముకున్న కార్యకర్తలు, అభిమానులు నిరాశ చెందాల్సిన అవసరం లేదన్నారు. జగన్‌మోహన్‌రెడ్డి మాట ఇస్తే తప్పే ప్రసక్తే లేదని అందుచేత జగన్‌మోహన్‌రెడ్డి వెంటే మా ప్రయాణం అని జగనన్న నిర్ణయానికి కట్టుబడి ఉంటామని ఆమె తెలియజేశారు. అలాగే సార్వత్రిక ఎన్నికల్లో జగన్‌మోహన్‌రెడ్డిని సిఎంగా రెండోసారి చేసుకునే భాధ్యత తమపై ఉందని అందచేత ఎస్సార్ కుటుంబాన్ని నమ్ముకున్న ప్రతిఒక్క కార్యకర్త, అభిమాని వైసిపి పార్టీకే సపోర్టు చేసి పార్టీ గెలుపుకు కృషి చేయాలని ఆమె తెలియజేశారు.

## మిస్సింగ్ కేసు నమోదు



**మాధవరం(మంత్రాలయం), మార్చి 30, ప్రభాతవార్త:** మండల పరిధిలోని మాధవరం పోలిస్ స్టేషన్‌లో ఓ మిసి ్సంగ్ కేసు నమోదైనట్లు మాధవరం ఎస్‌ఐ కృష్ణమూర్తి శనివారం విలేకరులకు తెలిపారు. వివరాల మేరకు కాచాపురం గ్రామానికి చెందిన సూరిపోగు నాగరాజు అనేవ్యక్తి ఆదోని రైల్వే స్టేషన్‌లో ట్రాక్‌మెన్‌గా విధులు నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. కాచాపురం నుండి ఆదోనికి ప్రతిరోజు విధులకు వెళుతుం డేవారన్నారు. అయితే ఈ నెల 3వ తారీఖున ఆదోనికి విధులకు వెళతానని చెప్పి వెళ్ళాడన్నారు . ఇప్పటివరకు ఇంటికి తిరిగి రాలేదన్నారు. బంధువులు, కుటుంబ సభ్యులు ఎంత వెదికినా ఆచూకీ తెలియలే దన్నారు. భార్య ఎలిజబెత్ రాణి ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్‌ఐ వెల్లడించారు.

## దుర్గా భోగేశ్వర ఆలయ ఈవోగా వి.ఎల్.ఎన్. రామానుజన్

**గడివేముల, మార్చి30, ప్రభాతవార్త;** మండలంలోని దుర్గా భోగేశ్వర ఆలయ ఈవోగా రామానుజన్ శనివారంనాడు బాధ్యతలు చేపట్టారు. ఈయన గతంలో నందవరం చౌడేశ్వరి దేవాలయం, ఈవోగా పనిచేశారు. దుర్గా భోగేశ్వరంలో విధులు నిర్వహించిన ఈవో చంద్రశేఖర్‌రెడ్డి పూర్తి స్థాయిలో యాగంటి ఈవోగా బాధ్యతలు చేపట్టారు.



## నేడు చంద్రబాబు రాక..!

**- ఎమ్మిగనూరు తేరుబజార్ నందు బహిరంగ సభ - భారీ జనసమీకరణకు సమాయత్తం**

**- జయనాగేశ్వర రెడ్డి సారథ్యంలో చంద్రబాబు సభకు భారీ ఏర్పాట్లు**

**ఎమ్మిగనూరు, మార్చి 30 ప్రభాతవార్త:** ప్రజాగళం పేరుతో రాష్ట్రంలోని అన్ని జిల్లాల పర్యటన సాగిస్తూ నేడు తెలుగుదేశం పార్టీ అధినేత, మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఎమ్మిగనూరుకు విచ్చేస్తున్నారు. తెలుగుదేశం, బీజేపి, జనసేన కూటమి పార్లమెంట్, అసెంబ్లీ అభ్యర్థుల ప్రకటన తర్వాత తొలిసారిగా ఎమ్మిగనూరు పర్యటనకు విచ్చేస్తున్న అధినేత చంద్రబాబు నాయుడుకు పెద్ద ఎత్తున స్వాగతం పలకడంతో పాటు భారీ జన సమీకరణతో ఈ సభలను సూపర్ సక్సెస్ చేయడం కోసం నేతలు కసరత్తు చేస్తున్నారు. నియోజకవర్గంలో తెలుగుదేశం పార్టీ అభ్యర్థుల గెలుపు బాధ ్యతను బివి.జయనాగేశ్వర రెడ్డి తన భుజస్కంధాలపై వేసుకున్నారు. ఈ నేపథ్యంలో నేడు ఎమ్మిగనూరుకు చంద్రబాబు నాయుడు విచ్చేస్తుండంతో బివి.జయనాగేశ్వర రెడ్డి సారథ్యంలో నియోజకవర్గంలోని ముఖ్య నేతలంతా చంద్రబాబు నిర్వహించే ప్రజాగళం సభను విజయవంతం చేయడం కోసం భారీగా కసరత్తు చేస్తున్నారు. ఎమ్మిగనూరు నియోజక వర్గ తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు, ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొని ప్రజాగళం సభను విజయవంతం చేయాలని ఎమ్మిగనూరు మాజీ ఎమ్మెల్యే బివి, జయనాగేశ్వర రెడ్డి పిలుపునిచ్చారు.

## సిఎం జగన్‌ను కలిసిన గుడిసె శివన్న



**పెద్దకడుబూరు, మార్చి 30, ప్రభాతవార్త :** సిఎం జగన్‌మోహన్‌రెడ్డి బస్సు యాత్రలో భాగంగా రాయలసీమలో పర్యటిస్తున్న సందర్భంగా కురువ సంఘం జిల్లా అసోసియేట్ అధ్యక్షులు, వైసిపి నేత పెద్దకడుబూరు గ్రామానికి చెందిన గుడిసె శివన్న సిఎం జగన్‌మోహన్‌రెడ్డిని కలిశారు. ఈ సందర్భంగా శనివారం ఆయన విలేకర్లతో మాట్లాడుతూ కురువల సమస్యలను సిఎం జగన్ దృష్టికి తీసుకెళ్లామని అలాగే కురువలకు రాజకీయంగా ప్రాధాన్యత కల్పించాలని విజ్ఞప్తి చేయడం జరిగిందన్నారు. త్వరలో జరిగే అసెంబ్లీ, పార్లమెంట్ ఎన్నికల్లో ఎస్‌సి, ఎస్‌టి, బిసి, మైనార్టీలకు ఎమ్మెల్యే సీట్ల ఎంపికలో సమన్యాయం చేశారన్నారు. కురువలంతా వైసిపి అభ్యర్థుల గెలుపుకు కృషి చేయాలన్నారు.

## ఆలూరు గడ్డపై తెదేపా జెండాను ఎగురవేస్తాం



**ఆలూరు, మార్చి 30, ప్రభాతవార్త :** రానున్న సార్వత్రిక ఎన్నికల్లో ఆలూరు గడ్డపై తెలుగుదేశం పార్టీ జెండాను ఎగురవేయడం తథ్యమని ఆలూరు అసెంబ్లీ తెదేపా అభ్యర్థి బి వీరభద్రగౌడ్ అన్నారు. శనివారం పట్టణంలోని వీరభద్రగౌడ్ వ్యక్తిగత కార్యాలయంలో ఆలూరు నియోజకవర్గంలోని 6మండలాల్లో ఉన్న తెదేపా నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో తరలివచ్చి వీరభద్రగౌడ్‌ను శాలువా, పూలమాలతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా వీరభద్రగౌడ్ మాట్లాడుతూ తెదేపా, బిజెపి, జనసేన పార్టీల సహకారంతో నియోజకవర్గంలో విస్తృతంగా పర్యటించి తన గెలుపు కొరకు కృషి చేయాలని కోరారు. తెదేపా అధినేత నారా చంద్రబాబునాయుడు తనపై ఎంతో నమ్మకం ఉంచి రెండోసారి తెదేపా టికెట్ తనకు ఇవ్వడంతో జీవితాంతం తనకు రుణపడి ఉంటానన్నారు. ఈ కార్యక్రమంలో తెదేపా యువ నాయకుడు గిరిమల్లేష్ గౌడ్, నాయకులు నరసప్ప, అంజినేయ, ముద్దు రంగ, నెట్టెప్ప, గూళ్యం రామాంజనేయులు, వెంకటేష్, లక్ష్మన్న తదితరులు పాల్గొన్నారు.

## సూగూరులో రన్‌ఫర్ జీసస్ కార్యక్రమం



**సూగూరు(మంత్రాలయం), మార్చి 30, ప్రభాతవార్త:** మండల పరిధిలోని సూగూరు గ్రామంలో క్రైస్తవ సోదరులు శనివారం రన్‌ఫర్ జీసస్ కార్యక్రమం నిర్వహించారు. గుడ్‌ఫ్రైడే, ఈస్టర్ పర్వదినాల సందర్భంగా ఆరాధన సువార్త టివి, సంఘపెద్దల ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం నిర్వహించారు. సిఎస్ఐ చర్చి ఆవరణం నుండి వీధులగుండా యేసుక్రీస్తు సువార్తను ప్రకటిస్తూ మరణము గెలిచిన యేసుకే జై.. పాప రోగానికి మందు యేసు రక్తం,, రాజుల రాజుకు జై అంటూ నినాదాలు చేస్తూ ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అధిక సంఖ్యలో క్రైస్తవ సోదరులు, యౌవనస్తులు, స్త్రీలు, పురుషులు, పిల్లలు పాల్గొన్నారు.